


నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
గురువారం 2-1-2025 పేజీలు 4
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం


# ఒక్కరోజులో రూ.11 కోట్ల మద్యం అమ్మకాలు



విశాఖపట్నం, జనవరి 1, మేజర్‌న్యూస్

కొత్త సంవత్సరం అడుగు పెట్టడానికి ముందు రోజు రాత్రి మందు బాబులు విశాఖను మత్తులో ముంచారు. విశాఖ చరిత్రలో కనీ వినీ ఎరుగని రీతిలో మద్యం అమ్మకాలు విశాఖ జిల్లాలో జరిగాయి. డిసెంబర్ 31 ఒక్క రోజునే దాదాపు 11 కోట్ల రూపాయల అమ్మకాలు జరిగాయని విశాఖ జిల్లా ఎక్సైజు సూపరింటెండెంట్ ఆర్ ప్రసాద్ వెల్లడించారు. ఇది గత ఏడాదితో పోలిస్తే రెట్టింపు అమ్మకాలు జరిగినట్టు వెల్లడవుతోంది. జిల్లాలోని 145 మద్యం దుకాణాల ద్వారా 8.89 కోట్ల రూపాయల అమ్మకాలు జరగ్గా, 119 బార్ల ద్వారా 1.55 కోట్ల రూపాయల అమ్మకాలు జరిగాయి. ఇది గాక జిల్లాలోని 12 స్టార్ హెరీటళ్లలో రు.17 లక్షలు, ఆరు క్లబ్ల ద్వారా రు. 8 లక్షలు, టూరిజానికి చెందిన నాలుగు హెూటళ్ళ ద్వారా ఏడున్నర లక్షల రూపాయల అమ్మకాలు జరిగాయి. సాధారణంగా జిల్లాలో రోజుకు సుమారు 5 కోట్ల రూపాయల మద్యం అమ్మకాలు జరుగుతాయి. అయితే ఈ సారి మాత్రం ఒక్క రోజులోనే 11 కోట్ల రూపాయల మద్యం అమ్ముడు కావడం విశేషం.





# ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

- సందేశాన్ని ఇచ్చేలా వినూత్నంగా జరుపుకొన్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు - పునర్వినియోగం అయ్యేలా పుస్తకాలు, కూరగాయలు స్వీకరించిన మంత్రులు
- ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చిన నాయకులు, అభిమానులు

శ్రీకాకుళం, జనవరి 1, మేజర్‌న్యూస్

నూతన సంవత్సర వేడుకలను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు వినూత్నంగా, సందేశాన్ని ఇచ్చేలా జరుపుకొన్నారు. స్వగ్రామం కోటబొమ్మాళి మండలం నిమ్మాడలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి నాయకులు, అధికారులు, అభిమానులు వేలాదిగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా వారి నుంచి పూలబొకేలు, శాలువాలకు బదులుగా పుస్తకాలు, పెన్నులు, మొక్కలు, కూరగాయలు స్వీకరించారు. పునర్వినియోగం అయ్యే వాటితో పాటు విద్యార్థులు, పర్యావరణానికి మేలు చేసే పుస్తకాలు, పెన్నులు, మొక్కలు స్వీకరించారు. ఎమ్మెల్యేలు గొండు శంకం (శ్రీకాకుళం), గౌతు శిరీష(పలాస), మామిడి గోవిందరావు (పాతపట్నం), ఎన్. ఈశ్వరరావు(ఎచ్చెర్ల), జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ తదితరులు హాజరై, ఇరువురు మం త్రులకు శుభాకాంక్షలు తెలి యజేశాను. ఇదిలా ఉండగా.. దివంగత నేత, కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నా యుడు ప్రారంభించిన ఆనవాయితీని కొనసాగిస్తూ.. కు టుంబ సభ్యులు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, అడిషనల్ ఎస్పీ (రిటైర్డ్) కింజరాపు ప్రభాకర్‌తో కలిసి తమ నివాసంలో పూజలు మిగతా 2లో



# రథసప్తమి ఏర్పాట్లు పై క్షేత్ర స్థాయి పరిశీలన

## జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం



శ్రీకాకుళం, జనవరి 1, మేజర్‌న్యూస్

రథసప్తమి ఏర్పాట్లు పై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రథసప్తమిని రాష్ట్ర పండగగా ప్రభుత్వం ప్రకటించినందు వలన ఏర్పాట్లు ఘనంగా ఉండాలన్నారు. ఫిబ్రవరి 2, 3, 4 తేదీల్లో నిర్వహించనున్న అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవస్థానం రథసప్తమి వేడుకల ఏర్పాట్లు పై బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, శాసన సభ్యులు గొండు శంకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లతో కలసి పరిశీలించి చర్చించారు. వేడుకలకు వచ్చే భక్తులకు తాగునీరు, శానిటేషన్, క్యూ లైన్లు, ప్రసాదాలు పంపిణీ, ప్రవేశ మార్గాలు, పార్కింగ్ స్థలాలు, తదితరులు అంశాలపై సంబంధిత జిల్లా అధికారులకు సూచనలు జారీ చేశారు. అత్యవసర సమయంలో భక్తులు వచ్చేందుకు అసౌకర్యం కలగకుండా డమ్మీ లైను ఏర్పాటు చేయాలని చెప్పారు. మెడికల్ ఏర్పాట్లు ఉండాలన్నారు. భద్రతా ఏర్పాట్లు పై చర్చించారు. దేవాలయంలో భక్తులు వచ్చి పోయే మార్గంను పరిశీంచారు. రథసప్తమి వేడుకలకు వచ్చే భక్తుల కేశ ఖండణ శాలను తాత్కాలికంగా మున్సిపల్ హైస్కూల్ వద్దకు తరలించనున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలని దేవదాయ శాఖ అధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. దేవస్థానం పరిసరాలను పరిశీలించి చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, ఆర్డీఓలు సాయి ప్రత్యూష, రమణ మూర్తి, జి. వెంకటేష్, ఉప కలెక్టర్ పద్మావతి, డిఎస్పి వివే కానంద, ఈఓ వై. భద్రాజి, ఆర్ అండ్ బి ఎస్ఈ జాన్ సుధాకర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డి.వి.వి. ప్రసాద్, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి బి. శాంతి శ్రీ, కలెక్టరేట్ ఏఓ సూర్యనా రాయణ, దేవదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలో ప్రజల పక్షాన పోరాటం చేస్తాం



విశాఖపట్నం, జనవరి 1, మేజర్‌న్యూస్

నూతన సంవత్సరం 2025లో తామంతా ప్రజల్లోకి వెళ్లి ప్రజల పక్షాన పోరాటం చేస్తామని విశాఖ జిల్లా వైసిపి అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర నాథ్ పేర్కొన్నారు. మద్దిలపాలెం నగర వైసిపి కార్యాలయంలో బుధవారం జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో తాము ప్రజా పక్షాన నిలబడి పోరాటం చేస్తామన్నారు. ముఖ్యంగా కూటమి మిగతా 2లో

# మద్యం మత్తులో కరెంట్ వైర్లపై..

## పార్వతీపురం మన్యం జిల్లాలో మందుబాబు హల్చల్



పార్వతీపురం, జనవరి 1:

మద్యం మత్తులో కొంత మంది చేసే వీరంగం అంతా ఇంతా ఉండదు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా మందుబాబులు అనేక చోట్ల హల్చల్ చేశారు. ఎవరి సంగతి ఎలా ఉన్నా మద్యం సేవించి ఓ వ్యక్తి విద్యుత్ స్తంభం ఎక్కి ఏకంగా కరెంట్ తీగలపై పడుకున్న తీరు తీవ్ర కలకలం రేపింది. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలం ఎం. సింగిపురంలో ఓ వ్యక్తి మద్యం మత్తులో విద్యుత్ స్తంభం ఎక్కడం మొదలుపెట్టాడు. కిందకు దిగమని ఎంత వేడుకున్నా ఆగకుండా పైకి వెళ్లి ఏకంగా విద్యుత్ తీగలపైనే దర్జాగా పడుకున్నాడు. అతంటితో ఆగకుండా కాసేపు అక్కడ విన్యాసాలు చేసి అందరిని హడలెత్తించాడు. అంతకు ముందు స్తంభం ఎక్కడం చూసిన స్థానికులు ట్రాన్స్ ఫార్మర్ బంద్ చేయడంతో పెను ప్రమాదం తప్పింది. చివరకు అందరూ కలిసి బలవంతంగా అతడిని కిందకు తీసుకురావడంతో కథ సుఖాంతమైంది.

# ఎస్సీ కులగణనపై 7వ తేదీ వరకు అభ్యంతరాలు స్వీకరణ

## జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



శ్రీకాకుళం, జనవరి 1, మేజర్‌న్యూస్

ఎస్సీ కులగణనపై నిర్వహిస్తున్న అభ్యంతరాల (ఆడిట్ ప్రక్రియ) స్వీకరణ గడువును జనవరి 07వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. డిసెంబర్ 31వ తేదీతో గడువు ముగియడంతో మరొక వారం రోజులు పొడిగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసిందని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎసీపీ విధివిధానాలు తెలుపుతూ ప్రభుత్వం 265 నంబరు జీవో విడుదల చేసినట్లు తెలిపారు. ఈ మేరకు జనవరి 7వ తేదీ వరకు కులగణన పై నిర్దేశిత ప్రాంతాల్లో సంబంధిత అధికారులు ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారన్నారు. స్వీకరించిన వివరాలను ఆన్లైన్ ప్రక్రియ ద్వారా జనవరి 11వ తేదీ వరకు అధికారులు నమోదు చేస్తారని, అనంతరం అన్ని తనిఖీలు పూర్తి చేసి తుది కులగణన సర్వే వివరాలను జనవరి 17వ తేదీన గ్రామ, వార్డు సచివాలయాల వద్ద విడుదల చేస్తారని వెల్లడించారు.

# భక్తుల సౌకర్యాల కల్పనకు ప్రణాళిక

## భీమిలి ఎమ్మెల్యే గంటా



విశాఖపట్నం, జనవరి 1, మేజర్‌న్యూస్

కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీం, దివ్య క్షేత్రం పనులను సమన్వయం చేసుకుంటూ సింహాచలం దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం సింహాచలం శ్రీ వరాహ నృసింహస్వామి వారిని దర్శించుకున్న అనంతరం తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ సింహాచలేశుని దర్శనం కోసం వచ్చిన భక్తులు ఒక రోజు కొండపైన మిగతా 2లో

# మురళీ నగర్ రామాలయంను సందర్శించిన విశాఖ సీపీ



విశాఖపట్నం, జనవరి 1, మేజర్‌న్యూస్

మురళీ నగర్ సీతా రామాలయంను నగర పోలీస్ కమీషనర్ శంఖబ్రత బాగ్చి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు టి నారాయణ రెడ్డి, ఆలయ ప్రధాన కార్యదర్శి సనపల వరప్రసాద్, కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు అయాలూరి రామశాస్త్రి అయనకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సాయి బాబా శివాలయం రామాలయం లలితా దేవాలయం ను దర్శించుకున్నారు. ఆలయ పండితులచే వేద ఆశీర్వచనం ఇచ్చి ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో నూతన సంవత్సర సాయిబాబా క్యాలెండరు ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనతో మెల్లగాలన్నారు. కుటుంబంతో అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలంటే దేవుని అస్సిసులు అవసరమన్నారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు మేలు చేయాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ రోజుకి ఏదో ఒక మంచి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కోశాధికారి పెంటకోట శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు ఎస్ఎంకే మోహన్ ఆనంద్ సీతన సత్యనారాయణ విజయలక్ష్మి ఇతర సభ్యులు భక్తులు పాల్గొన్నారు

# డ్రగ్స్ రవాణా నిరోధానికి డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు



నరసన్నపేట, జనవరి 1, మేజర్‌న్యూస్:

నరసన్నపేట పట్టణంలో ఇటీవల మాదకద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు వస్తున్న ఆరోపణలపై జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాలతో డ్రగ్స్ రవాణా నిరోధించేందుకు పట్టణంలో ముమ్మరతనిఖీలు నిర్వహించారు. నరసన్నపేట మండల కేంద్రంలోని స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ పార్సిల్ సెంటర్లో, పలు వాహనాలలో, పట్టణంలోని పలు ప్రాంతాలలో డాగ్ స్క్వాడ్తో విస్తృతంగా తనిఖీలను పోలీసులు బుధవారం జరిపారు. ఈ తనిఖీలలో ఏఎస్ఐ ఆసిరినాయుడు తోపాటు బాంబ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు. బుధవారం ఉదయం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి, డ్రగ్స్ వినియోగం నియంత్రణలో భాగంగా, వాటి రవాణా అని అరికట్టేందుకు ఈ తనిఖీలను నిర్వహిస్తున్నామని ఎఎస్ఐ అసిరి నాయుడు తెలియజేశారు. డ్రగ్స్, గంజాయి రవాణా పాల్పడ్డ వారిపై, వాటిని వినియోగం చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# నిరుద్యోగులకు స్వర్ణ యుగమే కూటమి లక్ష్యం

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు



విశాఖపట్నం, జనవరి 1, మేజర్‌న్యూస్

నిరుద్యోగులకు 2025 స్వర్ణ యుగం కావాలనేదే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని విప్ వేపాడ చిరంజీవి రావు అన్నారు. బుధ వారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో జరిగిన విలేఖరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 15 నుంచి 20 లక్షల మంది నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సంతకం డీఎస్సీపై పెట్టారు. ఎస్ సి వర్గీకరణ వలన డీఎస్సీ నోటిఫికేషన్ రావడానికి ఆలస్యం అవుతుంది అని తెలిపారు జనవరి చివరలో కానీ, ఫిబ్రవరి మొదటిలో కాని డీఎస్సీ నోటిఫికేషన్ వస్తుంది. రానున్న జూన్ నెలకు ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి విధుల లోకి పంపించాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఉంది అని అన్నారు. గత ఐదు సంవత్స రాలలో కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేయడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైంది అని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత కానిస్టేబుల్ పోస్టుల భర్తీని వేగవంతం చేసింది. 2025లో ఏపీపీఎస్సీ ద్వారా ప్రతి నెలలో పరీక్షలు నిర్వహించా లని ప్రణాళికలు సిద్ధం చేశారు అని చెప్పారు. ఇప్పటికే ఏపీపీఎస్సీ ద్వారా సుమారు 20 నోటిఫికేషన్లు వచ్చాయి. జాబ్ క్యాలెండర్ ఇస్తామని ఎన్నికలకు ముందు చెప్పాము. కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ కోసం ఒక ప్రణాళికను సిద్ధం చేసిందని అన్నారు రాష్ట్రంలో 820 ఉద్యోగాల భర్తీకి ఆర్థిక శాఖ క్లియరెన్స్ ఇచ్చిందని తెలిపారు. ఈ ఏడాదిలో సమయం వృధా చేయ కుండా నిరుద్యోగులకు చదువుకుంటే ఏదో ఒక ప్రభుత్వ ఉద్యోగంలో స్థిరపడ తారు అని చెప్పారు. ఉపాధ్యాయులలో నాణ్యతను పెంచాలని లక్ష్యంతో మంత్రి లోకేష్ ముందుకు వెళున్నారు. ఉపాధ్యాయు లపై యాప్ల భారాన్ని తగ్గిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పట్టించు కున్న పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. ఉపాధ్యా యుల సమస్యలు పరిష్కరించ డానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. త్వరలో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు ప్రక్రియ పారదర్శ కంగా జరగనుంది. నారా లోకేష్ విద్యా శాఖ మంత్రి అయిన తర్వాత విద్యా విధానంలో అనేక మార్పులు తీసుకొస్తున్నారు అని పేర్కొన్నారు. కూటమి ఉద్యోగ అనుకూల ప్రభుత్వమని అన్నారు.

## ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. అనంతరం ఎర్రన్నాయుడు చి త్రపటం వద్ద పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేలాదిగా తరలి వచ్చిన అభిమానులతో నిమ్మాడలో పండుగ వాతావరణం చోటుచేసుకుంది.

## నూతన సంవత్సరంలో ప్రజల పక్షాన పోరాటం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలోకి తొక్కి ఎన్నికల మ్యానిఫెస్టోను అవహేళనం చేసిందని ఆయన విమర్శించారు. దీన్ని తాము ప్రజల్లోకి తీసుకువెళ్ళి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతా మన్నారు. తమ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి రాష్ట్రంలోని 26 జిల్లాల్లో పర్యటించి ప్రజల కష్ట సుఖాలు తెలుసు కుంటా రన్నారు. తాము అమలు చేసిన సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అటకెక్కించడం ఘర్షనీయమన్నారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యాల కల్పనకు ప్రణాళిక

(మొదటి పేజీ తరువాయి)

గడిపేలా సౌకర్యాలను కల్పించడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. అడివివరం బి.ఆర్.టి.ఎస్. రోడ్డు విస్తరణ బాధితులకు టీడీఆర్ లను త్వరితగతిన అందించడానికి కృషి చేస్తానన్నారు. స్థలాలు కోల్పోయిన వారి జీవితాలు విస్తరణ కారణంగా రోజుల వ్యవధిలో తారుమారయ్యాయని పేర్కొన్నారు. తణుకు టీడీఆర్ స్కాంతో దీనిని పోల్చడం సరి కాదని, ఇప్పటికే ఈ అంశాన్ని మున్సిపల్ మంత్రి దృష్టికి తీసుకు వెళ్లానని చెప్పారు. ఎన్నికల నినాదంగా మారిన పంచ గ్రామాల భూ సమస్య గురించి ఇక ఏ ఎన్నికల్లో ఎవరూ ప్రస్తావించని రీతిలో శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. కొత్త సంవత్సరంలో అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో దేశంలోనే నెంబర్ వన్ కావాలని ఆకాంక్షించారు. వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం, వార్డు అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### సింహాచలేశుని దర్శించుకున్న గంటా

నూతన సంవత్సర సందర్భంగా సింహాచలం శ్రీ వరాహ నృసింహస్వామి వారిని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దర్శించుకున్నారు. ఆలయ అధికారులు మేళ తాళాలతో ఆయవకు స్వాగతం పలికారు. కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకున్న అనంతరం అంతరాలయంలో ప్రత్యేక పూజల చేశారు. ప్రధాన అర్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ఆశీర్వచనం చేశారు. ఆలయ ఈఓ వేంద్ర త్రినాథరావు ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఏఈఓ ఎన్.ఆనంద్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## మోసపూరిత పాలనపై త్వరలో ప్రజా ఉద్యమాలు

**తమ పోరాటాలకు ప్రజల నుంచి విశేషమైన స్పందన -వైజాగ్ స్టీల్ ప్లాంట్ పై ప్రభుత్వ వైఖరి ఏమిటో చెప్పాలని డిమాండ్ -వైయస్సార్‌సీపీ జిల్లా అ్యధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్**



విశాఖపట్నం, జనవరి 1, మేజర్‌న్యూస్

కూటమి ప్రభుత్వ మోస పూరిత పాలనపై రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమాలు చేపడతామని వైయస్సార్‌సీపీ జిల్లా అ్యధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. మంగళవారం ఆయన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 'ఇంత కాలం కూటమి ప్రభుత్వానికి హామీలు నెరవేర్చే సమయం ఇచ్చాం. కానీ వారు నిలబెట్టుకోలేక పోయారు. రానున్న రోజుల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తాం. హామీల అమలు కోసం పోరాడుతాం. ఇప్పటికే రైతు సమస్యలపై, విద్యుత్ ఛార్జీల పెంపుపై రెండుసార్లు ఉద్యమించాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కోసం జనవరి 29న మరోసారి రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టబోతున్నాం. పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ త్వరలోనే 26 జిల్లాలు పర్యటించి, నాయకులు, కార్యకర్తలతో సమీక్షలు నిర్వహించి, పోరాట కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేస్తారని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వివరించారు. మోసంతో గెలిచారు.. పాలనలో ఓడారు అంటూ కూటమి ప్రభుత్వంపై ఆయన ఫైర్ అయ్యారు. చంద్రబాబు ఆరు నెలల పాలనంతా వంచన, మోసం..హామీలు అమలు చేయడంలో ఘోరంగా విఫలం..సూపర్ సిక్స్ హామీల పేరుతో లబ్ధిదారులకు దగా...అంటూ ఆరు నెలల్లోనే లబ్ధిదారులకు రూ.60 వేల కోట్లు బకాయి పడ్డారంటూ ఆరోపించారు. 2024లో రెండు ప్రభుత్వాల పాలన ప్రజలు గమనించారని, ఎవరి పాలన ఎలా ఉందనేది ప్రజలకు స్పష్టంగా తెలిసిందన్నారు. కూటమి పాలన మోసాలను ప్రజలంతా గుర్తించారని, ఇప్పటికైనా విశాఖ స్టీల్ ప్లాంట్‌పై వైఖరి ఏమిటో చెప్పాలని, స్టీల్‌ప్లాంట్‌పై ప్రధానితో స్పష్టమైన ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ అంటూ మోసం చేసి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. నిరుద్యోగ యువతను మోసం చేశారని దుయ్యబట్టారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వడం లేదని మండిపడ్డారు. రైతులకు ఇస్తామన్న రూ. 20 వేల పెట్టుబడి సాయం ఏమయిందని అమర్ నాథ్ ప్రశ్నించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎప్పటి నుంచి అమలు చేస్తారని అడిగారు. కూటమి ప్రభుత్వానికి ఆరు నెలల సమయం ఇస్తామని చెప్పామని... ఇప్పటి నుంచి ప్రభుత్వంపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. తమ అధినేత జగన్ ఆదేశాల మేరకు ప్రభుత్వ మోసాలను ఎండగడతామని అన్నారు. వైసీపీ, కూటమి ప్రభుత్వాల మధ్య ఉన్న తేడా ఏమిటనే విషయాన్ని ఈ ఆరు నెలల్లోనే ప్రజలు గుర్తించారని అమర్ నాథ్ చెప్పారు. ఇచ్చిన మాటను తమ ప్రభుత్వం నిలబెట్టుకుందని... కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు. తన పాలనలో జగన్ అనేక సంస్కరణలు తీసుకొచ్చారని అమర్ నాథ్ కొనియాడారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారని చెప్పారు. వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని కితాబిచ్చారు. ఐదేళ్లలో ప్రజల ఖాతాల్లో రూ. 2.75 లక్షల కోట్లు వేశారని చెప్పారు. త్వరలోనే జగన్ జిల్లాల పర్యటనను చేపడతారని తెలిపారు. తాము చేపడుతున్న ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలకు ప్రజల నుంచి విశేషమైన స్పందన వస్తోందని చెప్పారు. దేశంలోనే ధనిక సీఎంగా చంద్రబాబు పేరు సంపాదించారని అమర్ నాథ్ అన్నారు. రెండు ఎకరాల ఆసామి చంద్రబాబు వెయ్యి కోట్లు ఎలా సంపాదించారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఉంగరం, వాచ్ పెట్టుకోనంత మాత్రాన చంద్రబాబుకు ఆస్తులు లేవంటే ఎవరూ నమ్మరని అన్నారు. ప్రధాని మోదీ ఏపీ పర్యటనకు ముందే స్టీల్ ప్లాంట్ పై తమ వైఖరి ఏమిటో కూటమి ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి రవి రెడ్డి, నియోజక వర్గం పరిశీలకులు మెళ్లీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు

## యువతలో నైపుణ్యాభివృద్ధి పెంచే దిశగా చర్యలు : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

పాడేరు, జనవరి 1, మేజర్‌న్యూస్



ఉపాది అవకాశాలు కోసం జిల్లాలో యువతకు నైపుణ్యాభివృద్ధి పెంచుకునే విధంగా చర్యలు తీసుకుం టున్నామని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నైపుణ్య అభివృద్ధి కమిటీ సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రంపచోడవరం, చింతూరు, మరియు పాడేరు ఐటీడీఏల పరిధిలోగల అన్ని యువజన శిక్షణ కేంద్రాల ద్వారా డిడియు జికెవై పథకం ద్వారా రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలలు, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలను %ూవీఖవ్% పథకం కింద నాన్ రెసిడెన్షియల్ ట్రైనింగ్ సెంటర్స్ గా నమోదు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా సంకల్ప్ పథకంలో భాగంగా అడల్సెంట్ గర్ల్స్, సరెండర్డ్ మావోయిస్టులకు టైలరింగ్ లాంటి ఉపాధి ఆధారిత శిక్షణలను అందించటానికి, వర్క్ ఫ్రమ్ హోం ఉపాధి అవకాశాలు కల్పించడానికి గల అవకాశాలని అధ్యయనం చేయాలని సూచించారు. మూడు ఐటీడీఏల పరిధిలో మెగా జాబ్ మేళాలు నిర్వహించాలని, ప్రతి ఐటీడీఏ పరిధిలో స్కిల్ వర్క్ షాప్స్ నిర్వహించాలని ఐటీడీఏల ప్రాజెక్ట్ అధికారులను ఆదేశించారు. వర్క్ ఫ్రమ్ హోం అవకాశాలలో డిగ్రీ అర్హత కలిగిన వాలంటీర్లకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. ప్రతి ఐటీడీఏ పరిధిలో జరిగే స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలపై పిఒలు సర్వే చేయాలని, నిరుద్యోగ యువతకు కావాల్సిన కోర్సులను స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలులో చేర్చాలని సూచించారు. ఐటీడీఏల పరిధిలో కమిటీలు ఏర్పాటు చేసి ప్రతి నెల సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ డా. ఎంజే అభిషేక్ గౌడ, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిణి డా. పి.రోహిణి, ఎల్డిఎం మాతు నాయుడు, పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా వి.చిట్టి అబ్బాయ్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్బీస్ నంద్, జిల్లా ఉద్యాన అధికారి రమేష్ కుమార్ రావు, జిల్లా ఉపాధి కల్పనాదికారి ఎ. సంగీత, కమిటీ సభ్యులు, స్కిల్ డెవలప్మెంట్ సిబ్బంది, వర్చ్యువల్ విధానంలో పాడేరు, రంపచోడవరం, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు వి. అభిషేక్, కే. సింహాచలం, అపూర్వ భరత్ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



నరసన్నపేట, జనవరి 1, మేజర్‌న్యూస్

డిసెంబర్ 31 తేదీ వేకువ జామునే లబ్ధిదారులు ఇంటికే వెళ్లి పెన్షన్ అందించి వారి కళ్ళల్లో ఆనందాన్ని నింపుతన్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. మంగళవారం నరసన్నపేట నియోజకవర్గం పోలాకి మండలంలో మబగాం గ్రామంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ పేదవారికి అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని, అర్హులైన ప్రతి లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ల అందేలా కృషి చేస్తుందని ఆయన అన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు.. ఇలా లబ్ధిదారులందరికీ ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి క్రమం తప్పకుండా పెన్షన్ పంపిణీ చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని, సామాజిక పింఛన్ల పంపిణీలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ,అర్హులయిన వారికి నెల మొదటి తారీఖునే నేరుగా పింఛను అందించడంతో ఈ ప్రభుత్వం తమ వెంట ఉందన్న భరోసా, ధైర్యం, నమ్మకం వారికి కలుగుతున్నాయని అందులో భాగంగా జనవరి 2025 పింఛన్ల డిసెంబర్ 31, 2024 ఉదయం నుండే అర్హులైన లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి అందజేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, వెలుగు ఏపీఎం ,స్థానిక నాయకులు కాయ రవి, గోవిందరావు, ధర్మాన అమ్మన్నాయుడు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల సాధికారతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది




బాడంగి, జనవరి 1, మేజర్‌న్యూస్

సమాజంలోని బలహీన వర్గాలు, ముఖ్యంగా వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు, వితంతువులు, వికలాంగులు, మరియు ఇతరులు గౌరవంతో కూడిన జీవనాన్ని కలిగి ఉండేలా చేయడం కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అని ఈ లక్ష్యాన్ని సాధించడానికి, రాష్ట్రంలో కష్టమైన ఆర్థిక పరిస్థితులు ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడువారి పింఛన్లు ను పెంచి కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ గజరాయుని వలస ఎంపిటిసి పాలవలస గౌరు అన్నారు మంగళవారం ఆయన స్వగ్రామం ఎరుకులపాకలు గ్రామంలో అధికారులతో పాటు ఉదయం 5:30 గంటల నుండి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఆయన పంపిణీ చేశారు

## డ్రాపౌట్స్ ను నివారించి పాఠశాల నిర్వహణకు తోడ్పడండి

**డిప్యూటీ డిఈ ఓ కె. రవిప్రసన్న కుమార్**



సీతంపేట, జనవరి 1, మేజర్‌న్యూస్

డ్రాపౌట్స్ ను నివారించి పాఠశాల నిర్వహణకు తో డ్పాటు అందించాలని ఉపాధ్యాయులు కు ఐటీ డి ఏ ఉపవిధ్యాశాఖాది కారి కె ప్రసన్న కుమార్ హితవు పలికారు. స్థానిక బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను మంగళవారం సందర్శించారు. స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ తో, హెచ్ ఎం, ఉపాధ్యాయుల తో సమావేశం జరిపారు. ఎస్ ఎస్ సి కోచింగ్ ప్రణాళికల పై సమీక్ష జరిపారు. బాలికలతో మాట్లాడారు. ఈ కార్యక్రమం లో హెచ్ ఎం బి వసంత లక్ష్మి, ఎం ఈ ఓ ఆనంద రావు, జిసి డిఓ రాములమ్మ, ఉపాధ్యాయులు మృదల, అప్పన్న, హెచ్ డబ్ల్యూ ఓ అమల తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంసీయూ ఆధ్వర్యంలో కార్మిక కార్యవర్గం ఎన్నిక




పూసపాటిరేగ, జనవరి 1, మేజర్‌న్యూస్

మండలంలోని చౌడమ్మ అగ్రహారం పంచాయతీ గైతుల చోడవరం మైలాన్ పరిశ్రమ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు నల్ల అప్పలరాజు ఆధ్వర్యంలో మూడు మండలాలకు కార్మిక కార్యవర్గ ఎన్నికలు మంగళవారం జరిగాయి. పూసపాటిరేగ మండలానికి కార్యవర్గ అధ్యక్షుడిగా పతివాడ సంతోష్ ఎన్నికవ్వగా, నెల్లిమర్ల సంఘం అధ్యక్షులుగా, లంక జనార్ధన రావు, డెంకాడ మండల అధ్యక్షులుగా త్రినాధ్ ఎన్నికయ్యారు. ఎన్నికైన అధ్యక్షులు తోపాటు కార్యవర్గ సభ్యులు కూడా కార్మికుల పక్షాన అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎం సి యు అధ్యక్షులు నల్లప్పలరాజు అన్నారు. ఇదే కార్యక్రమంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నూతన క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరించి కార్మికులకు అందజేశారు.

## నిస్వార్ధ సేవలు అందిస్తున్న సచివాలయ ఉద్యోగులు

**- ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు: పిన్నింటి**

రణస్థలం, జనవరి 1, మేజర్ న్యూస్



రణస్థలం మండలం రణస్థలం సచివాలయంలో నిస్వార్ధంగా ఉత్తమ సేవలు అందించే సచివాలయం ఉద్యోగులు, విఆర్ఓ రామస్వామి, విఆర్ఓ లక్ష్మణ్, సెక్రటరీ శ్రీదేవి, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సుష్మా, అగ్రికల్చరల్ అసిస్టెంట్ సునీతలను ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రణస్థలం పంచాయతీ ప్రజలకు సచివాలయం ఉద్యోగులు నిస్వార్ధంగా సేవలు అందిస్తున్నారని పంచాయతీ అభివృద్ధికి వారు కూడా సహకారాలు అందిస్తున్నారని ఉద్యోగులను సాలువాళ్లతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఏం డి ఓ , వి డి ఇ ఓ , సెక్రటరీ చంద్ర శేఖర్ , ఎంపీటీసి ప్రతినిధి మజ్జి వెంకటరమణ , వాళ్ల రమణ , సచివాలయం సిబ్బంది, వార్డు మెంబర్లు, పంచాయతీ పెద్దలు, నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అధికారుల కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రోటరీ క్లబ్ సభ్యులు



బొబ్బిలి, జనవరి 1, మేజర్‌న్యూస్:

బొబ్బిలి డిఎస్పీ పి. శ్రీనివాసరావు తో పాటు పలువురు అధికారులు, సిబ్బంది కి బొబ్బిలి రోటరీ క్లబ్, కారుణ్య ఫౌండేషన్ సభ్యులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బొబ్బిలి డిఎస్పీ కార్యాలయంలో బుధవారం డిఎస్పీ పి శ్రీనివాసు తో పాటు,గజపతినగరం సర్కిల్ సిఐ శ్రీనివాస్, బొబ్బిలి రూరల్ సిఐ నారాయణ రావు, బొబ్బిలి టౌన్ సిఐ కె.సతీష్ కుమార్ లకు జ్ఞాపికలు,పుష్ప గుచ్చాలను అందించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలను రోటరీ క్లబ్, కారుణ్య ఫౌండేషన్ సంస్థల డిస్ట్రిక్ట్ చైర్మన్ జె సి రాజు, బొబ్బిలి రోటరీ ప్రెసిడెంట్ సింద్రీ శ్రీమన్నారాయణ లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు శుభాకాంక్షలు వెల్లువ



ఆమదాలవలస, జనవరి 1, మేజర్‌న్యూస్

ఆమదాలవలస నియోజకవర్గ శాసనసభ్యులు కూన రవికుమార్‌కు న్యూ ఇయర్ సందర్భంగా బుధవారం శుభాకాంక్షలను పలువురు తెలియజేశారు. ఉదయం నుంచే ఎమ్మెల్యేకు శుభకాంక్షలు తెలిపేందుకు అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు క్యూ కట్టారు. ఎమ్మెల్యే కార్యాలయం వద్ద న్యూ ఇయర్ సందడి కనిపించింది. కార్యకర్తల మధ్య ఎమ్మెల్యే రవికుమార్ నూతన సంవత్సర వేడుకల కేక్‌ను కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో అందరికీ సంక్షేమం, అభివృద్ధి అందుతుందన్నారు. ఈ ఏడాది అంతా అందరికీ మంచి జరగాలని తెలియజేశారు. దీంతో న్యూ ఇయర్ వేడకలను ఆనందంగా జరుపుకున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోట గోవిందరావుకు బుధవారం న్యూ ఇయర్ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాలకు, పట్టణానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, కోట అభిమానులు అంతా ఆమదాలవలస పట్టణంలో గల ఆయన కార్యాలయానికి చేరుకుని శుభాకాంక్షలు తెలియజేస్తూ న్యూ ఇయర్ వేడుకల కేక్‌ను కట్ చేయించారు. నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కోట జశ్వంత్ పాల్గొన్నారు.

## ఎంపీపీ స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు



పూసపాటిరేగ, జనవరి 1, మేజర్‌న్యూస్

మండలంలోని రెల్లివలస గ్రామంలో ఎంపీపీ మహంతి కళ్యాణి స్వగృహంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఎంపీపీ కళ్యాణితో పాటు వైకాపా మండల కన్వీనర్ పతివాడ అప్పల నాయుడు, మండల యువజన నాయకుడు మహంతి శ్రీనివాసరావులు వేదికపై ఆసీనులవగా మండల నలు మూలల నుంచి పార్టీ కార్యకర్తలతో పాటు నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు తరలివచ్చి ఎంపీపీ కళ్యాణ తో పాటు నాయకులు పతివాడ అప్పలనాయుడు, శ్రీనివాస రావు లకు కూడా బొకేలతో శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా భారీ ఎత్తున వీరిని సాలువాల తో సత్కరించి నూతన ఏడాదిలో అంతా మంచి జరగాలని, మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ఎంపీపీ కళ్యాణి భగవంతుని ఆశీస్సులు మెండుగా ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అదేవిధంగా మండలానికి చెందిన ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాలు కూడా భారీ ఎత్తున తరలివచ్చి ఎంపీపీ కళ్యాణిని బొకేలతో అభినందించారు.

## టీడీపీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



కురుపాం, జనవరి 1, మేజర్‌న్యూస్:

కురుపాం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు పార్టీ కార్యాలయం కి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి వీరేష్ చంద్ర దేవ్ విచ్చేసి కేక్ కట్ చేశారు అనంతరం పార్టీ కార్యాలయంలో కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ కేకులు తినిపించుకుంటూ కాసేపు సందడి చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో వీరేష్ చంద్ర దేవ్ తో పాటు తెలుగుదేశం నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ రంజిత్ కుమార్ రామకృష్ణ మండల కన్వీనర్ కొండయ్య వెంకటాపు భారతి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న జెడ్పిటిసి

**అరకులోయ, జనవరి 1, మేజర్ న్యూస్:** ఆంధ్రా ఊటీగా పేరొందిన అంద చందాల అరకులోయలో నూతన సంవత్సర వేడుకలను రాజకీయ పార్టీల నాయకులు, గిరిజన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వ్యాపారులు, గిరిజనులు, పర్యాటకులు ఆనందోత్సాహాలతో బుధవారం జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు, పార్టీల కార్యాలయాల్లో రాజకీయ నాయకులు, విద్యాసంస్థల్లో మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పర్యాటక కేంద్రాల్లో సందర్శకులు, గ్రామాల్లో గిరిజనులు న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకలు జరుపుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకలను పర్యాటక ప్రదేశాల్లో జరుపుకోవాలని ఉద్దేశంతో కుటుంబ సభ్యులు, మిత్రులు, సహచర ఉద్యోగులతో కలిసి అరకులోయకు తరలి రావడంతో ఈ ప్రాంతం రద్దీగా మారింది. 2024వ సంవత్సరం ముగింపు సందర్భంగా వివిధ ప్రాంతాలకు చెందిన వారు ఇక్కడికి అధిక సంఖ్యలో రావడంతో అరకులోయలో న్యూ ఇయర్ జోష్ కనిపించింది. ఈ నేపథ్యంలో పర్యాటక కేంద్రాలు కిటకిటలాడగా, లాడ్జింగ్ లు, రిసార్ట్స్ టెంట్లు పర్యాటకులతో నిండి పోయాయి. స్థానిక గిరిజన సంస్కృతి మ్యూజియం ప్రాంగణంలోని మద్రి కామయ్య సాంస్కృతిక కళావేదికలో ఐటిడి ఆధ్వర్యంలో న్యూ ఇయర్ ను పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానికులు పర్యాటకులు ఈ కార్యక్రమాలను తిలకిస్తూ ఎంజాయ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం, ఏపీ ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సివేరి. దొన్నుదొర, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి. దాసుబాబులకు స్థానిక వర్తక సంఘం ప్రతినిధులు కాపుగంటి. కృష్ణారావు, బత్తి. రాజారావు, రంగా, నాగరాజు, కలియ సాహు, గ్రంధి. చంటి, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు, గిరిజన ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు, గిరిజన పెద్దలు ప్రత్యేకంగా తయారు చేసిన పూల బొకేలు, పండ్లు, స్వీట్స్ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని స్థానిక శాసనసభ్యుడు రేగం మత్స్యలింగం, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సివేరి దొన్నుదొర, అరకులోయ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్బి. వెంకటేశ్వరరావులకు వర్తక సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా శాలువాలు కప్పి సత్కరించారు. న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా వైయస్సార్సీపి, టిడిపి కార్యాలయాల్లో ఎమ్మెల్యే, ఏపీ ఎస్ ఆర్ టి సి విజయనగరం జోన్ చైర్మన్ కార్యకర్తలకు విందు ఏర్పాటు చేశారు.

# అమ్మ నామస్మరణం.. సర్వపాపహరణం

## - కోరిన కోర్కెలు తీర్చే కల్పవలిగా శ్రీ పోలమాంబ కు ప్రతీతి
## - వివాహ, శుభకార్య వేడుకలకు ఆడపడుచుగా అమ్మవారికే తొలి పిలుపు
## - గిరిజనుల ఆరాధ్య దేవతగా శంబర పోలమాంబ

**మక్కువ, జనవరి 1, మేజర్ న్యూస్ :-** ఉత్తరాంధ్రలో ప్రత్యేక గాంచిన శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి నామస్మరణం జపిస్తే సర్వపాపాలు హరిస్తాయని ఈ ప్రాంత భక్తుల నమ్మకం. గిరిజన ఆడపడుచైన శ్రీ పోలమాంబ అమ్మవారు అంటే మహిళా భక్తులకు మరింత ప్రీతి. శ్రీ పోలమాంబ అమ్మవారి నామస్మరణం చేసిన పిదపనే ఈ ప్రాంతీయులు ఏ పనినైనా తలపెతడతారు. ఈ ప్రాంతయుల ఇంటి ఏ శుభకార్యం జరిగిన శ్రీ పోలమాంబ అమ్మవారి సన్నిధికి వెళ్లి తమ ఇంటి తలపెట్టిన శుభకార్యాలు విజయవంతం చేయాలని కోరుకుంటారు. అంతేకాదు ఈ ప్రాంతీయలు పొలం పనులకు వెళ్లే ముందు కూడా అమ్మవారి ఆలయం ముందు వారు కాళ్లకు ధరించిన పాదురక్షకులు తీసి అమ్మ నామస్మరణం చేస్తారు. శంబర గ్రామస్తుల తో పాటు చుట్టుపక్కల గ్రామ ప్రజలు, గ్రామం విడిచి బయటకు వెళ్లేటప్పుడు అమ్మ సన్నిధిలో నిలబడి తమ పనులను జయప్రదం చేసి, తిరిగి తమను సుఖంగా తమ గ్రామాలకు చేర్చాలని కోరుకుంటారు. అమ్మ నామస్మరణం ఏ పని తలపెట్టిన అది జయప్రదం అవుతుందని ఇక్కడ ప్రజల ప్రతీతి. ఈ ప్రాంతీయుల ఇంటి జరిగిన వివాహ, శుభకార్యం వేడుకలకు, తమ ఇంట



ఆడపడుచుగా శ్రీ పోలమాంబ అమ్మ వారిక తొలి పిలుపు చరుస్తారు. ఆ పిదపనే మిగిలిన వారికి పిలుపు కార్డులు చేరుతాయి. అంతేకాదు ఆరుగాలం కష్టపడే రైతులు ఇంటికి తొలి పంట చేరే ముందు అమ్మ వారి సన్నిధికి చేర్చడం ఈ ప్రాంతం రైతులకు ఆనవాయితీ.

# భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కు వందేళ్లు





**బొబ్బిలి, జనవరి 1, మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరపాటు సాగిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కు వందేళ్లు అయిన సందర్భంగా శతాబ్ది ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. సిపిఐ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ బొబ్బిలి నియోజకవర్గం కార్యదర్శి ప్రముఖ సీనియర్ అడ్వకేట్ కందాపు ప్రసాదరావు మాట్లాడుతూ ప్రజలకు కార్మికులకు కర్షకులకు అండగా ఉంటూ అనేక పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించిన ఘనత పార్టీకే ఉందని అన్నారు. బ్రిటిష్ పాలకుల నిర్బంధాలకు నిరంకు సత్వానికి వ్యతిరేకంగా 1925 డిసెంబర్ 26న కాన్పూర్ ( ఉత్తర ప్రదేశ్ గడ్డపై ) సిపిఐ పార్టీ ఆవిర్భవించి గడిచిన 99 ఏళ్ల కాలంలో ఎన్నో విరోచిత పోరాటాలు మహోన్నత త్యాగాలు మహత్తర విజయాలు సిపిఐ పార్టీకి ప్రత్యేకంగా నిలిచాయని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు కమ్యూనిస్టులను అరెస్ట్ చేసి మీరట్ కుట్ర కేసులు లాంటి అనేక తప్పుడు కేసులు బనాయించి దశాబ్ద కాలం పాటు వేలాదిమంది కమ్యూనిస్టులను జైల్లో మగ్గించారన్నారు. స్వాతంత్రం తరువాత ప్రజల పక్షాన పార్లమెంట్ లో ప్రధాన ప్రతిపక్షంగా పని చేసిందని. సమాచార హక్కుల చట్టం. అటవీ హక్కుల చట్టం. గ్రామీణ ఉపాధి హామీ పథకం. బ్యాంకుల జాతియకరణ. ఇటువంటి చట్టాలు భారత కమ్యూనిస్టు పార్టీ పార్లమెంట్ లో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నప్పుడే ఈ పథకాలు ప్రజలకు అంకితమయ్యాయని ప్రజానీకానికి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న. మునకాల శ్రీనివాస్. సిపిఐ పట్టణ నాయకులు వై బాబ్జి, ఎస్ సింహాచలం, సత్యనారాయణ పాల్గొన్నారు.

## రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్‌కు శుభాకాంక్షల వెల్లువ

**ఆమదాలవలస రూరల్, జనవరి1, మేజర్ న్యూస్** రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్, మాజీ ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని చంద్రశేఖర్‌కు బుధవారం న్యూ ఇయర్ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమదాలవలస మండలం తొగరాం గ్రామంలో ఆయన స్వగృహానికి ఉదయం నుంచే టీడీపీ కార్యకర్తలు చేరుకుని న్యూ ఇయర్ శుభాకాంక్షలను తెలియజేశారు. మండల పరిషత్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు, సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అంతా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో అంతా శుభాలు కలగాలని తెలియజేశారు. అనంతరం కార్యకర్తల మధ్య న్యూ ఇయర్ వేడుకల కేక్ కట్ చేశారు.

## కొడుకు పుట్టిన రోజు సందర్భంగా..
# పేదలకు బట్టలు పంపిణీ చేసిన తేజోవతి



**తెర్లాం డిసెంబరు 31(మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని కాగా గ్రామంలో 100 మంది నిరుపేదలకు బట్టలు పంపిణీ చేసిన తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మొజూరు తేజోవతీ జయ రాజ్ దంపతులు మంగళవారం పంపిణీ చేశారు. తన కుమారుని పుట్టిన రోజు సందర్భంగా ప్రతీ ఏటా 100 మందికి పైగా నిరుపేదలకు బట్టలు పంపిణి చేస్తున్నారు. కాగా గ్రామంతో పాటు సరి గ్రామాల నిరుపే దలకు బట్టలతో పాటు పలు రకాల వస్తువులు అందించ డం విశేషం. అలాగే ఇప్పటికి అనేక గ్రామాలకు పలు సేవాకార్యక్రమాలు చేస్తూ అందరిచేత మన్ననలు పొందు తూ వస్తున్నారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధినేత నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు మహిళ కార్య కర్తలలో మనోధైర్యం నింపుతూ పార్టీ అడుగు జాడలలో నడుస్తూ పేదలకు అందుబాటులో ఉండి సేవా కార్యక్రమాలు చేస్తున్న వారిని పలు గ్రామాల ప్రజలు అభినందనలు అందజేయడం విశేషం. కార్య క్రమంలో వారితో పాటు గ్రామపెద్దలు యువత నిరుపేదలు పాల్గొన్నారు.

---

# ప్రజల ఆశలకు అనుగుణంగా పాలన

## → ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ←





**నరసన్నపేట, జనవరి 01 మేజర్ న్యూస్:** ప్రజలంతా సుఖ సంతోషాలతో విలసిల్లాలని రాష్ట్రంలో ప్రజల ఆశయాలకు అనుగుణంగా పరిపా లన జరుగుతుందని శాసనసభ్యులు బగ్గు రమణ మూర్తి అన్నారు. బుధవారం పోలాకి మండ లం మబగాం స్వగృహంలో నూతన సంవ త్సర వేడు కలు ఘనంగా నిర్వహించారు. తమ అభి మాన నేత ను కలిసేందుకు శుభాకాంక్షలు తెలియ జేసేందుకు కార్యకర్తలు, నాయకులు అధికారులు ప్రజాప్రతినిధు లు మబగాం క్యాంపు కార్యాలయా నికి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భం గా శాసన సభ్యులు రమణమూర్తి మాట్లాడుతూ పార్టీ అధిష్టా నం ఇచ్చిన ప్రతి పిలుపును అందుకొని ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు పార్టీని బలోపేతం చేయడంలో తీవ్రంగా శ్రమించారని గుర్తు చేసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజల్లో గందరగోళ వాతావరణం నెలకొని ఉండేదని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రజలు కాస్త ఊపిరి పీల్చుకున్నారని పేర్కొన్నారు. సామాన్య, పేద, మధ్య తరగతి ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా కూటమి ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నారని వివరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని ప్రాధాన్యత క్రమంలో అందిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు తోడుగా నిలుస్తున్నారని అన్నారు. ఈ నూతన సంవత్సరంలో మరిన్ని అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువగా పరిపాలన అందించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# ఈ ఏడాది మరిన్ని సంక్షేమ పథకాలకు శ్రీకారం

## కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు



**బాడంగి, జనవరి 1, (మేజర్ న్యూస్):** ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు కొత్త ఏడాదిలో కూటమి ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలకు శ్రీకారం చుడుతుందని రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు అన్నారు బుధవారం ఆయన సూర్యా ప్రతినిధితో మాట్లాడుతూ ప్రజలంతా ఆనందకరమైన, ఆరోగ్యకరమైన జీవితం కలగాలని కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు 2024 సంవత్సరంలో ఎన్నికల్లో మీరు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుతో ఏర్పడిన మన మంచి ప్రభుత్వం అందరి ఆశలు నెరవేర్చేలా అహర్నిశలు పని చేస్తోందని కేవలం ఆరునెలల్లోనే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలను ఆవిష్కృతం చేసిందని తెలిపారు నిరుపేద భవిష్యత్‌కు భరోసా ఇస్తూ పింఛన్లు పెంచారు అని ప్రతి ఇంటా కట్టెల పొయ్యి కష్టాలు తీరుస్తూ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తుందని ఆయన అన్నారు ధాన్యం సేకరణ డబ్బులు 48 గంటల్లో చెల్లించి రైతన్నలో సంతోషాన్ని నింపిందని మీ ప్రయాణం సాఫీగా సాగాలని రాష్ట్రంలో రహదారులన్నీ గుంతలు లేకుండా చేస్తుందని కొత్త ప్రభుత్వ పాలసీలతో మళ్లీ పెట్టుబడులు తెచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు నాంది పలికిందని. కొత్త సంక్షేమ పథకాలు, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు 2025 సంవత్సరం వేదిక కాబోతోందని ఆయన అన్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడు ఆలోచనలతో 'స్వర్ణాంధ్ర-2047' విజన్ సాకారమే లక్ష్యంగా పది సూత్రాల ప్రణాళిక అమలు చేస్తూ అటు ప్రజా సంక్షేమాన్ని, ఇటు రాష్ట్రాభివృద్ధిని మీ అందరి సహకారంతో చేసి చూపిస్తుంది అంటూ ప్రజలందరికీ మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు ఆయన తెలిపారు.

# ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ



**నరసన్నపేట జనవరి 1 మేజర్ న్యూస్:** నరసన్నపేట పట్టణంలో స్థానిక ఇందిరా నగర్ కాలనీ వద్ద ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 120 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం 200 మందికి అన్నదాన కార్యక్రమాన్ని ట్రస్ట్ వ్యవస్థాపకులు మార్పు విజయకుమార్ ఆధ్వర్యంలో కొంతమంది దాతలు సహకారంతో నిర్వహించారు. ప్రముఖ వైద్యులు మెండ పద్మావతి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి హాజరై దుప్పట్ల పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రుల పేరిట ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి పేదలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న మార్పు విజయ్ కుమార్ సేవలు అభినందనీయమని, ఇటువంటి సేవా కార్యక్రమాలు ఇంకా ఎన్నో చేపట్టాలని అన్నారు. ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపకులు మార్పు విజయకుమార్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా నరసన్నపేట పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని తన తల్లిదండ్రులు మార్పు ఈశ్వరరావు, ఈశ్వరమ్మ పేరిట ట్రస్టు ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలను విస్తరించే సంకల్పముతో పేదలకు సహాయం అందించే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని, దాతలు సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నరసన్నపేట ప్రజల సహకారం మరువ లేనిది, తనకు సహకరించిన దాతలకు ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశా రు. అందరి సహకారంతో నరసన్నపేటలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సంకల్ప సిద్ధితో ముందుకు సాగుతున్నామని ఈశ్వర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మార్పు విజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ మిత్ర బృందం పాల్గొన్నారు.

# కళాశాలకు కొండబాబు వంట సామాగ్రి వితరణ



**పాలకొండ, మేజర్ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల మూడవ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభిస్తున్న సందర్భంగా స్థానిక ప్రభుత్వ బాలుర కళాశాల మరియు బాలికల కళాశాలలకు మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లా కొండల రావు తమ తల్లిదండ్రులు పల్లా బాబ్జి మరియు సూరమ్మ ల జ్ఞాపకార్థం సుమారు లక్ష రూపాయలు() విలువచేసే వంట సామాగ్రి మరియు విద్యార్థులకు స్టీల్ భోజన కంచాలు అందజేయడం జరిగింది పల్ల కొండలరావు కి జిల్లా వృత్తి విద్యాధికారిని మంజుల వీణ మరియు బాలుర కళాశాల ప్రిన్సిపాల్ హరగోపాల్ మరియు బాలికల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రేణుక మరియు కళాశాల సిబ్బంది అందరూ హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేశారు .ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం మధ్యాహ్న భోజనం ప్రారంభించడం ఆనందంగా ఉందని అందులో భాగంగా తమ మాతృమూర్తుల పేరుతో విద్యార్థులకు వంట సామాగ్రి అందజేయడం మనసుకు చాలా సంతోషాన్ని ఇచ్చింద అని ఆయన తెలియజేశారు.

# వాడవాడలా ఘనంగా న్యూఇయర్ వేడుకలు





**కురుపాంలో..** నూతన సంవత్సర వేడుకలు గౌరవ మాజీ మంత్రి వర్యులు శ్రీ శత్రుచర్ల విజయరామరాజు నివాసమైన చినమేరంగి కోటలో గౌరవ ప్రభుత్వ విప్ కురుపాం నియోజ కవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి తోయక జగదీశ్వరి మరియు మాజీ మంత్రివర్యులు కలిసి జియ్యమ్మవలస మండల నాయకులు కార్య కర్తలు నడుమ జరుపుకోవ డం జరిగింది. ఈ వేడుకల్లో అరుకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ , మండల పార్టీ అధ్యక్షులు పల్ల రాంబాబు, వట్టిగెడ్డ రిజర్వాయర్ చైర్మన్ యం. సత్యంనాయిడు, కురుపాం మండల నాయకురాలు వేంపటాపు భారతి ,అరుకు పార్లమెంట్ యస్.టీ సెల్ అధికార ప్రతినిధి నండివాడ కృష్ణబాబు, కురుపాం నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు గురాన శ్రీరామ్మూర్తినాయుడు, క్లస్టర్ ఇన్చార్జి జోగి భుజింగ రావు, టీడీపీ సీనియర్ నాయకులు సోములు మాస్టర్, వట్టిగెడ్డ రిజర్వాయర్ వైస్ చైర్మన్ ముంజేటీ ప్రసాద్ మరియు టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**కొత్తూరులో..** జనవరి 01( మేజర్ న్యూస్ ) మండల వైసీపీ నేత కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ కు మండలలో గల పలువురు వైసీపీ సర్పంచ్ లు, యంపిటిసిలు గులి విందల పేటలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం లో ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని కోరారు. ఈ ఏడాది ప్రజలు శ్రేయస్సు కోసం అందరం కలసి కట్టుగా పనిచేయాలని కోరారు నేరడి యంపిటిసి ప్రతినిధి బోర ఆఫీస్, పారాపురం యంపిటిసి వి లక్ష్మీనారాయణ, సర్పంచ్‌లు యర్లంకి ధర్మారావు పెదకోట సాదుబాబు, క్రిస్టియన్ మైనార్టీ జిల్లా కన్వీనర్ సొంట్యాన తమ్మినాయుడు, తిర్లంగి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.





**పూసపాటిరేగ / భోగాపురంలో..** భోగాపురం జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యేను కలిసేందుకు నియోజకవర్గానికి చెందిన పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ ఉపాధ్యాయ సిబ్బంది క్యూలు కట్టారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో అత్యధిక మంది బొకేలు, సాలువాలకు బదులు పుస్తకాలు, పెన్నులు పెన్సిళ్లు తీసుకొని వచ్చి ఎమ్మెల్యే కి అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఏడాదిలో అంతా మంచి జరగాలని, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కృషి చేయాలంటూ ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పలువురు కోరారు. అయితే కూటమి ఎమ్మెల్యేగా ఉన్న నాగ మాధవిని డెంకాడ, నెల్లిమర్ల మండలాలకు చెందిన తెదేపా నాయకులు, కార్యకర్తలు అత్యధిక మంది రాగా, పూసపాటిరేగ, భోగాపురం మండలాలకు చెందిన వారు పార్టీ నాయకులు కార్యకర్తలు ముఖం చాటేయడం చర్చ నియాంశంగా మారింది. వైకాపా నాయకుడు పడాల శ్రీనివాసరావు మాజీ జెడ్పిటిసి సభ్యురా లు పడాల రాజేశ్వరి, వైస్ ఎంపీపీ సత్యవతులతో కలిసి ఆయన స్వగృహం లో నూతన సంవత్సర వేడుక లు ఘనంగా బుధవారం నిర్వహించా రు. ఉదయం నుంచి అభి మానులు, నాయకు లు, ఉద్యోగులు పడాల శ్రీనివాసరావు స్వగృహానికి క్యూలు కట్టడంతో ఆ ప్రాంతం అంతా కోలాహాలంగా మారింది. విచ్చేసిన నాయకులు అభిమానులకు నూతన సంవత్సరంలో అంతా శుభాలు కలగాలని, ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆకాంక్షిస్తూ వచ్చిన వారందరికీ వెంకటేశ్వర స్వామి చిత్రపటాలను అందజే శారు.







**టెక్కలి లో..** :జనసేన పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడు కలు ఘనంగా నిర్వహించారు. వేడుకల లో భాగంగా టెక్కలి జనసేన ఇంఛార్జి కణితి కిరణ్ కుమార్ సమక్షంలో కేక్ కటింగ్ చేసి, పార్టీ శ్రేణులు, పవన్ కళ్యాణ్ అభిమానులు ఒకరికి ఒకరు పంచుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ఈ సందర్భం గా కణితి కిరణ్ మాట్లాడుతూ ఈ 2025 సంవత్సరంలో ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్షులు,జనసేన నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు భారీగా పాల్గొన్నారు.

